ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు



జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 24-10-2025 సంపుటి : 1 సంచిక :127 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## సరిహద్దుల నిర్ధారణకు ఒకే చెప్పిన తాయిలాండ్-కంబోడియా

తాయిలాండ్-కంబోడియా దేశాల మధ్య గతకొద్ది సంవత్సరాలుగా సరిహద్దుల వివాదం కొనసాగుతుంది.




తాయిలాండ్-కంబోడియా దేశాల మధ్య గతకొద్ది సంవత్సరాలుగా సరిహద్దుల వివాదం కొనసాగుతుంది. ఇటీవల ఇరు దేశాల సైన్యం ఇదే వ్యవహారంలో మిగతా 2లో

## మనుషులకు ఉద్యోగాలుండవ్

భవిష్యత్తులో ఉద్యోగాలన్నీ మాయమైపోతాయని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



భవిష్యత్తులో ఉద్యోగాలన్నీ మాయమైపోతాయని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే టీసీఎస్, యాక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు ఏఐని మిగతా 2లో

## పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

రష్యాకు చెందిన రెండు అతిపెద్ద ఆయిల్ కంపెనీలపై అమెరికా కొత్త ఆంక్షలు

శాంతి చర్చల్లో పురోగతి లేకపోవడమే ప్రధాన కారణం



ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు శాంతి చర్చల విషయంలో ముందుకురాని రష్యాపై అమెరికా తన వైఖరిని కఠినతరం చేసింది. రష్యా ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై కొత్త ఆంక్షలను విధిస్తున్నట్లు మిగతా 2లో

## పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు.



- విశాఖపట్నానికి డాటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు.
- గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు.
- ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

విశాఖపట్నానికి డాటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో మిగతా 2లో

## ఫార్మసీ.. పారామెడికల్ కోర్సుల్లో ఏపీకి

# సహకరించండి

**క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించండి**

**ఏపీ విద్యార్థుల ప్లేస్ మెంట్ కోసం స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్**

**ప్లేస్ మెంట్ కోసం స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ లను నిర్వహించాలి**

**జర్మన్ భాష ఆధారిత నర్సింగ్ ప్రోగ్రాం లాంటి స్కిల్ ప్రోగ్రాం నిర్వహించాలి**

**అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలి**

ఫార్మసీ.. పారా మెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు సహకరించాలని టస్మానియా యూనివర్సిటీని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.

యూనివర్సిటీని సందర్శించిన మంత్రి యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నటాలీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మకాలజీ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ తదితరులతో సమావేశమయ్యారు.

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఏపీలో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు సహకారం అందించాలన్నారు.

ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ (ఏఐ, టెలిమెడిసిన్) అనుసంధానించాలన్నారు.

ఏపీలో క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ విశ్వవిద్యాలయం పరిశోధకులను కోరారు.

తన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్ క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో చర్చించారు.




ఫార్మసీ.. పారా మెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు సహకరించాలని టస్మానియా యూనివర్సిటీని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. యూనివర్సిటీని సందర్శించిన మిగతా 2లో

## పోలీసు విచారణకు హాజరైన టీటీడీ మాజీ చైర్మన్ భూమన



- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో గోవుల మరణంపై కొద్ది నెలల క్రితం పలు ఆరోపణలు చేశారు.
- ఈ విషయమై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఆధ్వర్యంలోని మిగతా 2లో

## మేము 11 ఇస్తే.. మీరు నాలుగైనా ఇవ్వలేరా?

**వాళ్లంతా చంద్రబాబు మనుషులే**

చంద్రబాబుకు హైదరాబాద్‌తో సంబంధమే లేదు.. కేసీఆర్‌తోనే అభివృద్ధి

నకిలీ మద్యం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై తాజాగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు.

నకిలీ మద్యం వెనుక ఉన్న వాళ్లంతా సీఎం చంద్రబాబు మనుషులేనని వ్యాఖ్యానించారు.



నకిలీ మద్యం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై మిగతా 2లో

## మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం



బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది మిగతా 2లో

## నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి

**పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేపట్టాలి**

ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. మిగతా 2లో

## సిట్టింగ్ స్థానాన్ని మళ్లీ గెలవాలని పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం



- మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో గులాబీ పార్టీ కీలక నేతలు ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో సమావేశం అయ్యారు.
- ఈ భేటీలో పలు కీలక అంశాలపై గులాబీ బాస్ కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డి, మహమూద్ అలీ, జగదీశ్వర్ రెడ్డి చర్చిస్తున్నారు. మిగతా 2లో

## ఖాకీ బుక్కు కాకి ఎత్తుకెళ్లిందా.. కమిషన్ల కోసం

# మంత్రుల కొట్లాట

**రాష్ట్రంలో పోలీసులు ఏం పీకుతున్నారు..?**

**అల్టిమేట్‌గా బెదిరింపులు వాస్తవం కాదా..**

**ఐఏఎస్, ఐపీఎస్ లకు బెదిరింపులు..**

అధికారులకు కేటీఆర్ హెచ్చరిక..

రాష్ట్రంలో మంత్రుల మధ్య విబేధాలతో ఐఏఎస్ ఆఫీసర్లు పరేషాన్ అవుతూ నలిగిపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

అధికారులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వాలకు మొదటి నుంచి ఉన్న అలవాటేనని కామెంట్ చేశారు.

మంత్రి జూపల్లి వేధింపుల వల్లే ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారని ఆరోపించారు.

మంత్రుల విభేదాలతో ప్రభుత్వంలో భాగస్వాములైన ఐఏఎస్‌లు పరేషాన్ అవుతున్నారని.. నలిగిపోతున్నారని ఫైర్ అయ్యారు.

తమకు ఏ బుక్కు లేదని.. కేవలం ఖాకీ బుక్కు మాత్రమే ఉందని చెప్పిన డీజీపీ శివధర్‌రెడ్డి పత్తా లేడన్నారు.

గన్నులు పెట్టి బెదిరించినా గమ్మునుంటారా.. ఖాకీ బుక్కు కాకి ఎత్తుకెళ్లిందా అని సెటైర్లు వేశారు.

రాష్ట్రంలో మంత్రుల మధ్య విబేధాలతో ఐఏఎస్ ఆఫీసర్లు పరేషాన్ అవుతూ నలిగిపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ. మిగతా 2లో




## అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు



- అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు.
- మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మొయినాబాద్, చిలుకూరు, హిమాయత్ నగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.

అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మిగతా 2లో

# శ్రీకాళహస్తి యువత కొరకు జాబ్ మేళా

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జలసుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం శ్రీకాళహస్తిలోని బాబు అగ్రహారం పాఠశాల వద్ద ఉన్న విక్రమ్ జూనియర్ కళాశాల నందు.. నిర్వహించనున్న జాబ్ మేళా పోస్టర్ లను నేడు కూటమినాయకులతో కలిసి ఎమ్మెల్యే బజ్జల సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ 25 -10-2025 శనివారం నాడు ఉదయం 8 గంటల నుంచి విక్రమ్ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి నందు జాబ్ మేళా నిర్వహింపబడుతుందని, ఈ జాబ్ మేళాకు చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం, శ్రీ సిటీ, మేనకూరు సెజ్, ఈ.ఎం.సి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 14 బహుళ జాతీయ కంపెనీలలో 800 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచు కోవాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని, వారి వారి స్థాయికి తగ్గ ఉద్యోగాలు పొందవలసిందిగా నిరుద్యోగులను కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంగా కూటమిప్రభుత్వం పని చేస్తుందని, ఈ నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జాబ్ మేళలునిర్వహించామని దాదాపు 1000కి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలియజేశారు. శనివారం రోజున జరగనున్న జాబ్ మేళాలో మరింతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ



**కావలి : గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి**

కురుస్తున్న వర్షానికి కొట్టుమిట్టాడుతున్న ప్రజలకి మేమున్నామంటూ ముందుకు వచ్చిన తుమ్మలపెంట వాస్తవీకులు వాయల బాలకృష్ణ గారి బృందం.వీరి ఆధ్వర్యంలో తాళ్ళపాలెం PHC లో ఉన్నటువంటి 20 మంది అనాథలకు,ఆదరణ కేంద్రం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీలో ఉన్నటువంటి 40 మందికి మరియు కావలి పెంకుల ఫ్యాక్టరీ సంఘంలో ఉన్నటువంటి ప్రజలకి మొత్తం 150 మందికి అన్నదాన వితరణ కార్యక్రమం చేయటం జరిగింది.ఈ కార్యక్రమములో వెంకటరావు,రామ్మోహన్,రాము,చైతన్య,మణికంఠ పాల్గొనటం జరిగింది.

# అభిషేక టికెట్లపై ఆంక్షలు కరెక్ట్ కాదు

**- అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

దక్షిణ కైలాస క్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అభిషేక టికెట్లపై ఆన్లైన్ పరిమితులు విధించడం భక్తుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని ఆలయ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్ర కార్తీక మాసంలో ప్రతి భక్తుడు అభిషేక సేవలో పాల్గొనే అవకాశం ఉండాలని, అందుకోసం ఆన్లైన్‌తో పాటు ఆఫ్లైన్‌లో కూడా టికెట్లు జారీ చేసేలా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శివుడు అభిషేక ప్రియుడిగా పురాణాలు పేర్కొంటున్నందున, పవిత్ర కార్తీక మాసంలో స్వామి వారికి అభిషేకం చేయడం భక్తుల ఆధ్యాత్మిక తపన అని ఆయన అన్నారు. అలాంటి సమయంలో అభిషేక టికెట్లను కేవలం ఆన్లైన్‌లో మాత్రమే పరిమితం చేయడం, ఒక్కో కాలానికి ఇరవై టికెట్లు మాత్రమే ఇవ్వడం వలన వేలాది మంది భక్తులు సేవలు చేయలేక నిరాశ చెందుతున్నారని తెలిపారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, "సుదూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య భక్తులకు ఆన్లైన్ విధానం



తెలియకపోవడం, దాని గురించి విస్తృత ప్రచారం లేకపోవడం వల్ల ఆలయ కౌంటర్ వద్దకు వచ్చిన భక్తులు ఆఫ్లైన్ టికెట్లు లేక తిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది భక్తి భావనకు విరుద్ధం," అని అన్నారు. ఆన్లైన్ సిస్టమ్ ఉన్నప్పటికీ ఆలయంలో కోటి 40 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్లు ఉపయోగం లేకుండా పోయాయని ప్రశ్నించారు. భక్తుల సౌకర్యం కోసం ఆఫ్లైన్ టికెట్లను పునరుద్ధరించి, నాలుగు కాలాలలోనూ అభిషేక సేవలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, కార్తీక సోమవారాల లోపు సరైన నిర్ణయం తీసుకొని భక్తులు స్వామివారి కృపకు నోచుకునేలా చూడాలని అంజూరు తారక శ్రీనివాసులు కోరారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్: రంజిత్**



మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మల్లెమడుగు రిజర్వాయర్ నిండడంతో పదిగెట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈరోజు అధికారులతో కలిసి రిజర్వాయర్ ను పరిశీలించి నీటి విడుదల వల్ల ప్రాజెక్టు దిగువన గ్రామాలకు ఏమైనా ముప్పు ఉందా అని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎప్పటికప్పుడు వరదలను అంచనా వేస్తూ నీటిని దిగువకు విడుదల చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే . ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు మల్లెమడుగు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేయాలని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విన్నవించడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల

# వరద ప్రాంత గిరిజనుల కు వెంటనే పునరావసం కల్పించాలి

**- ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్యలి**



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కారణంగా లోతట్టు ప్రాంతాల గిరిజనులకు ముప్పు ఉందని వర్షాలకు పనులన్నీ ఆగిపోవడం వలన కూలీకి పోతే గాని గడవని పరిస్థితి గిరిజనులకు ఉందని వారికి ఆపద ఉందని వెంటనే వాళ్లకి తక్షణమే ఆర్థిక సహాయం అందజేసి వారికి పునరావాసం కల్పించాలని వారిని మీరు అధికారికంగా ఆదుకోవాలని. లిగురువారం తిరుపతి కలెక్టర్ ఆఫీస్ నందు తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి. సోము ని కలిసి గిరిజనుల గురించి వివరించి గిరిజనులను మీరు ఆదుకోవాలని వారికి తక్షణమే సహాయం చేసి పునరావాసం కల్పించి మీరు ఆదుకోగలరని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య విజ్ఞప్తి చేయడం జరిగినది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాజీవ్ నగర్ పరిధిలోని పలు కాలనీలు నీట మునిగిపోయాయి. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక ప్రజలు తమ సమస్యను స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించారు.మునిసిపల్ అధికారులను తక్షణం పంపించి, జెసిబి యంత్రాల సహాయంతో నీటమునిగిన కాలనీల్లో నీరు తొలగించే పనులు చేపట్టారు.వార్డు సభ్యులు మాట్లాడుతూ ు ప్రజల సమస్యలను వినగానే పరిష్కారం చూపడంలో బొజ్జల సుధీర్ రెడ్డి గారు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీం, ఫ్రూట్ మీర్జా, ఆరిఫ్, సుబహాన్, రహీమ్ మరియు ఇతర స్థానికులు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్త షేక్ ఫయాజ్ అకాల మరణం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు రిపోర్టర్ : మునిరత్నం**



శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్‌కు చెందిన జనసేన పార్టీ కార్యకర్త షేక్ ఫయాజ్ బాబు అకాల మరణం బాధాకరమని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ స్థాపన నాటి నుంచే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన సీనియర్ కార్యకర్తగా ఆయన సేవలను స్మరించుకుంటూ, జనసేన పార్టీ తరపున ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. అంతేకాకుండా, ఫయాజ్ బాబు గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, ఈ కష్ట సమయంలో దేవుడు వారికి ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

# సి.ఐ నాగార్జున రెడ్డి చేతుల మీదుగా అండర్-17 బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**



శ్రీకాళహస్తిలోని ఎస్వి డిగ్రీ కళాశాల మైదానంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 17 బ్యాట్మెంటన్ బాల బాలికలకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను శ్రీకాళహస్తి టూటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీలలో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో ఐదు మందిని, బాలికలు విభాగంలో మరో ఐదు మందిని ఎంపిక చేయడం జరిగింది.ఈ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ కుమార్ మరియు భార్గవి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం గారు మరియు పీడీలు హేమ కుమార్, భక్తగోపాల్, వినోద్, బాబు, జేమ్స్, రమణ, సురేంద్ర, నిరంజన్, లోకనాథం, కిరణ్, చంగల్ రాయులు, గోపి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పట్టణ వన్ టౌన్ సి.ఐ గా ప్రకాష్ కుమార్ బాధ్యతలు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**



శ్రీకాళహస్తి పట్టణ వన్ టౌన్ సి.ఐ గా ప్రకాష్ కుమార్ గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన తిరుపతి సి.సి.ఎస్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తూ, ఇక్కడికి బదిలీపై వచ్చారు. శ్రీకాళహస్తి వన్ టౌన్ సి.ఐగా విధులు నిర్వహిస్తున్న డి.గోపిని ఉన్నత అధికారులు బదిలీ చేశారు. వన్ టౌన్ పరిధిలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని నూతన సీఐ తెలిపారు. స్టేషన్ సిబ్బంది నూతన సీ.ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# దుబాయ్ ముఖ్యమంత్రి పర్యటనలో శ్రీకాళహస్తి షేక్ జహీర్ అహ్మద్‌కి ఆహ్వానం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ పర్యటనలో భాగంగా గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయులతో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన లతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన టీడీపీ విభాగ నాయకుడు షేక్ జహీర్ అహ్మద్ కి ప్రత్యేక ఆహ్వానం అందింది. పార్టీ కార్యకలాపాలు, గల్ఫ్‌లో తెలుగు ప్రజల సమస్యలు, రాష్ట్ర అభివృద్ధిలో NRIల పాత్ర వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించనున్నట్లు సమాచారం. ఈ సమావేశం దుబాయ్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో జహీర్ అహ్మద్ మాట్లాడుతూ ు "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆహ్వానం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి, టీడీపీ బలోపేతం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని మాటిస్తున్నాను" అన్నారు. తెలుగు దేశం పార్టీ విదేశీ విభాగం నాయకులు, గల్ఫ్ లు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన : రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్





**ఒంగోలు : గాయత్రి వార్తలు:** భారీ వర్షాల వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ,పశు, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఆయన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణలతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. మండల స్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారులుగా ఉన్న వారితోనూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి మాట్లాడడం జరిగింది అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వలన ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. వర్షాలు తగ్గేంతవరకు ఇదే స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు చెప్పానన్నారు. వర్షాల వలన ఎలాంటి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని పూర్తిస్థాయిలో నిమగ్నం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. చెట్లు కూలి రవాణాకు అంతరాయం కలిగినా, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగినా తక్షణమే పునరుద్ధరించేలా సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆయన చెప్పారు. వాగులు పొంగుతుంటే ప్రజలెవరూ అటువైపు వెళ్లకుండా రెవెన్యూ, పోలీసు సిబ్బందితో నిరంతరం గస్తీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, క్లోరినేషన్ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంవహించిన సహించబోనని మంత్రి స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. గ్రామాల్లోని వర్షపు నీటిని చెరువుల్లోకి మళ్ళించాలని, ఒక చెరువు నిండితే మరో చెరువులోకి నీటిని మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని పంట నష్టంపై తనకు రెగ్యులరుగా నివేదికలు పంపించాలని మంత్రి చెప్పారు. పశువులను మేత కోసం తీసుకువెళ్లి, వాగుల్లో చిక్కుకునే అవకాశం ఉన్నందున కాపరులెవరూ బయటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. మత్స్యకారులు కూడా సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని, వర్షం తగ్గుముఖం పట్టిందని ఎవరైనా వెళ్తే తక్షణమే వెలుపలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధమై ఉందన్నారు. కలెక్టరేట్లోనూ, డివిజన్లు, మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తనతో పాటు జాయింట్ కలెక్టర్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు అవసరమైన సూచనలు చేశామన్నారు. పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, అవసరమైన మందులు, రేషన్ సరుకులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై శనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్:ఏ ఓ వెంకటేష్



**మర్రిపూడి : గాయత్రి వార్తలు:** మండలంలో ఈనెల 27 వ తేదీ నుండి అన్ని రైతు సేవా కేంద్రాల్లో 25శాతం సబ్సిడీ పై బయోమెట్రిక్ విధానంలో శనగ విత్తనాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శనగ పంట వేసే ప్రతి ఒక్క రైతు మీ రైతు సేవాకేంద్రం లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి శనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అందుకు సంబంధించిన నగదును వెంటనే ఫోన్ పే ద్వారా చెల్లించాలని కోరారు. శనగ విత్తనాలు కావలసిన రైతులు పట్టదారు పాసుబుక్, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ తీ సుకొని రావాలన్నారు. ఒక్కొక్క ఎకరాకి 40 కేజీలు చొప్పు న 5 ఎకరాల వరకు విత్తనాలు ఇవ్వబడును. జే.జి -11 రకం అందు బాటులో ఉన్నాయి. వీటి పూర్తి ఖరీదు క్వింటా రూ. 7800లు సబ్సిడీ రూ. 1950లు పోను, రైతు కట్టవలసిన మొత్తం క్వీం టాకి రూ. 5850 లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మండలంలో కురుస్తున్న అధిక వర్షాలకు సజ్జ పంటలో వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలి,కోత కోసిన పైరులో గింజ మొలక రాకుండా పాడు కాకుండా ఉండాలంటే వర్షాలు తగ్గినా వెంటనే కంకూలపై ఉప్పును 1లీటర్ నీటికి 50గ్రా కలిపి పిచికారి చేయాలని రైతులను తగు జాగర్తలు తీసుకోవాలని తెలియజేసారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ : పి. కృష్ణమోహన్ రెడ్డి





**కనిగిరి :గాయత్రి వార్తలు:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మునిసిపల్ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని ఒంగోలు బస్టాండ్, పామూరు రోడ్డు, ఎం.ఎస్.ఆర్ రోడ్డు, బాదుల్లావారివారి వీధి, గార్లపేట రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మరో రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో పురపాలక సంఘం పరిధిలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా పట్టణ శివారు ప్రాంతాలైన కాశిరెడ్డి కాలని, శివనగర్, బి.సి కాలని, బొగ్గుల గొంది తదితర కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో వర్షపు నీటి నిల్వలు లేకుండా గ్యాంగ్ వర్క్ ద్వారా మురుగు కాలువలను శుభ్రపరచాలని శానిటరీ సెక్రెటరీ సిబ్బందికి సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. కమీషనర్ వెంట ఎ.ఈలు కోటేశ్వరరావు, మాధవరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ, మునిసిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# కల్తీ మద్యం గుర్తించేందుకే సురక్ష యాప్






**- సురక్ష యాపపై టిడిపి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**

**కనిగిరి : గాయత్రి వార్తలు:** కల్తీ మద్యం గుర్తించేందుకు ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ పై అవగాహన కల్పిస్తూ కనిగిరి పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపి కార్యాలయం నుండి పామూరు రోడ్డు లోని మద్యం షాపుల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం, మద్యం కొనుగోలు చేస్తున్న వినియోగదారులకు ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ పై అవగాహన కల్పించారు. సురక్ష యాప్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా మద్యం బాటిల్ ను స్కాన్ చేసి అది ఒరిజినలా, కల్తీదా అని నిర్ధారించుకోవచ్చని కనిగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ వినియోగదారులకు సూచించారు. ఈ యాప్ ప్రతి ఒక సామాన్యుడు సెల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు.వినియోగదారులకు నాణ్యమైన మద్యం అందించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఎక్సైజ్ సురక్ష యాప్ ను తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, ఏడవ వార్డు అధ్యక్షులు పిల్లి కిరణ్ రెడ్డి, ఉండేల శ్రీనివాసులు రెడ్డి, రామ సుబ్బారెడ్డి, శ్రీను,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఉద్యమం' ర్యాలీకి సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ



**కనిగిరి : గాయత్రి వార్తలు:** వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు 24 తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో లినియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రాలలో ఈనెల 28వ తేదిన జరుగనున్న లివైఎస్సార్సీపీ 'ప్రజా ఉద్యమం' ర్యాలీకి సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిల్లర్లు,కో-ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి లలో గల పార్టీ అనుబంధ వివిధ విభాగాల సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు,పార్టీ అభిమానులు అందరూ ఈ కార్యక్రమలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

## పంచరామ పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన ప్రజలకు బస్సులు : ఆర్టీసీ డిఎం రాపురి శ్రీనివాసులు



**కందుకూరు : గాయత్రి వార్తలు:** కార్తీక మాసం సందర్భంగా కార్తీక మాసం సందర్భంగా పంచరామ పుణ్యక్షేత్రాలకు అమరావతి, దాక్షరామం, పాలకొల్లు, సామర్లకోట, భీమవరం ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసామని ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి బయల్దేరి పంచరామాలు చూసుకొని తిరిగి సోమవారం రాత్రి బయలుదేరి మంగళవారం ఉదయం కందుకూరుకు బస్సులు చేరుకుంటాయని ఆయన చెప్పారు. సూపర్ లగ్జరీ బస్సు ద్వారా ప్రజలు ఆన్లైన్లో టికెట్టును నమోదు చేసుకొని, ధర రూ 2000 లు అని ఆయన పేర్కొన్నారు. అరుణాచలం కు ప్రతి కార్తీక మాసం సందర్భంగా అరుణాచలం, గోల్డెన్ టెంపుల్, కంచి, తిరువత్తిణి, కాణిపాకం ప్రదేశాలను ప్రజలకు సందర్శన జరుగుతుందని చెప్పారు. టికెట్ ధర రూ 2,200 మాత్రమే అని టికెట్లను ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని సూచించారు. కార్తీక మాసం ప్రతి సోమవారం శ్రీశైలానికి ఆల్ట్రా డీలక్స్ బస్సును ఏర్పాటు చేసామని చెప్పారు. ఉదయం ఐదు గంటలకు బస్సు బయలుదేరుతుందని ప్రయాణికులకు సూచించారు. శబరిమలై అయ్యప్ప స్వాములకు బస్సులను అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వరల్డ్ హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**



ఇంకా కొన్ని రోజులపాటు భారీ వర్షాలు, ఉరుములు మెరుపులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా వరల్డ్ హ్యూమన్ రైట్స్ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ అయిన అబ్దుల్ కలాం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వర్షాల తీవ్రత దృష్ట్యా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను వర్షాల సమయంలో బయటకు పంపకుండా జాగ్రత్త వహించాలి. పిల్లలకు తప్పనిసరిగా నీరు మరిగించి ఇవ్వాలి," అని సూచించారు. అబ్దుల్ కలాం ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారుల సూచనలను పాటించాలని కోరారు.